నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలపై ఉక్కుపాదం




PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

మూతపడిన పాఠశాలకు మళ్లీ జీవం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 170 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 16 జూన్ 2026




## తెలంగాణ ఉద్యమం నాలో స్ఫూర్తి నింపింది

**- జనసేన అధినేత పవన్ కల్యాణ్**

**ఢిల్లీ ,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమం తనలో స్ఫూర్తినింపిందని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ యువత బలిదానాలు తనను కదిలించాయని వెల్లడించారు. జనసేన ఆధ్వర్యంలో జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం పేరిట ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ నేల కోసం జనసేన తన వంతు కృషి చేస్తుందని అన్నారు.తెలంగాణ ఆవిర్భావం రోజున జనసేన ఆధ్వర్యంలో సమావేశానికి అనుమతి కోరగా మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి

- కెసిఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం
- ఎన్‌వోసి ఇప్పించడంలో కూడా విఫలం
- ఎల్ అండ్ టికి రుణ బదలాయంపును అడ్డుకున్న పెద్దమనిషి
- అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి
- మోడీ హామీల అమలుపై చెప్పండి...నేను రాజీనామాకు సిద్ధం
- మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి లక్ష్యంగా సిఎం రేవంత్ విమర్శలు




**హైదరాబాద్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. మిగతా2లో...



## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

- తెలంగాణ వరి ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
- రైతులు వాటినే పండించేలా దిశా నిర్దేశం
- మిల్లర్లు కొనుగోలు చేసే రకాలను పండిస్తే మేలు
- ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- కేబినేట్ సబ్‌కమిటీలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు

**హైదరాబాద్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో 8 మేలురకం వరి వంగడాల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి బాగా డిమాండ్ ఉందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ సోనామసూరి సహా ఎగుమతులకు అనుకూలమైన వరి రకాలపై రైతన్నలు దృష్టిపెట్టాలని సూచించారు. ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

మిగతా2లో...



## తెలంగాణలో 18 నుంచి భారీ వర్షాలు

**అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి**

**హైదరాబాద్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 18వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మిగతా2లో...

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

**- రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం**




## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

- కొన్ని విభాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లలేక పోయాయి
- అన్ని శాఖలు చేపట్టిన కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి
- గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- మీడియా, డిజిటల్ మీడియా ద్వారా చేసిన పనులకు ప్రాచుర్యం
- క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారులపై చర్యలు తప్పవు
- ప్రగతి ప్రణాళికపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేక పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధికారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా మిగతా2లో...

# పవన్ కళ్యాణ్‌ను ఆడిస్తున్న బిజెపి

- బిజెపి కుట్రలో పావుగా మారిన పవన్
- ఇష్టం వచ్చినట్లు తెలంగాణపై మాట్లాడితే ఊరుకోం
- పిసిసి చీఫ్ మహేథ్ గౌడ్ హెచ్చరిక



**హైదరాబాద్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**పవన్ కళ్యాణ్ పదే పదే తెలంగాణను కించపరిచేలా మాట్లాడుతున్నారని, ఆయన వ్యాఖ్యల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజకీయాల్లో విచ్చలవిడిగా మాట్లాడటానికి ఇదేమీ సినిమా కాదని మహేష్ కుమార్ గౌడ్ హితవు పలికారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంపై, కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలపై కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కళ్యాణ్ స్వతహాగా మాట్లాడడం లేదన్నారు. కేంద్రంలోని మోడీ, ఇతర బీజేపీ నేతలు కించపరిచేలా స్క్రిప్ట్ ఇస్తే, దాని ప్రకారం పవన్ మాట్లాడుతున్నారు. ఆయన పూర్తిగా బీజేపీ ఆడించే తోలుబొమ్మలా మారిపోయారని దుయ్యబట్టారు. తెలంగాణ ఆవిర్భావాన్ని, రాష్ట్ర విభజనను మిగతా2లో...

## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

- ఓపెన్ కాస్ట్‌లత విస్తరణతో సంస్థకు నష్టం
- సింగరేణి బకాయిలు 50వేల కోట్లు చెల్లించాలి
- కార్మికుల హక్కుల కోసం హెచ్‌ఎంఎస్‌తో కలసి పోరాటం
- బొగ్గుబాయిబాట కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత





## ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది: ట్రంప్



**హైదరాబాద్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**పశ్చిమాసియాలో గత నాలుగు నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు చారిత్రాత్మక శాంతి ఒప్పందానికి వచ్చాయి. దౌత్యపరమైన చర్చల అనంతరం రెండు దేశాలు తమ శత్రుత్వాన్ని వీడి, లెబనాన్ సహా అన్ని ప్రాంతాలలో సైనిక చర్యలను శాశ్వతంగా నిలిపివేయడానికి అంగీకరించాయని పాకిస్థాన్ మిగతా2లో...

## కేరళలో నిపా వైరస్ కలకలం..

**- అప్రమత్తమైన తమిళనాడు సర్కారు**




**న్యూఢిల్లీ,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**పొరుగు రాష్ట్రమైన కేరళలోని కోజికోడ్‌లో నిపా వైరస్ అనుమానిత కేసు నమోదు కావడంతో తమిళనాడు ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ రాష్ట్రంలోకి వ్యాపించకుండా నిరోధించేందుకు కేరళ-తమిళనాడు సరిహద్దుల్లోని నీలగిరి జిల్లా యంత్రాంగం నిఘా మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు.కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్-1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్-2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్‌అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎల్‌అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్‌అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆర్‌ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు.కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్-2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్-2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎగుమతి రకాల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు చేశారని తెలిపారు. ఆ 8 రకాల వంగడాలతోనే రైతులకు లాభాలు వస్తాయని వివరించారు. మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆదరణ ఉన్న బియ్యం ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే పంటల సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని సూచించారు. రైతులకు మార్కెట్ ఆధారిత పంటల సాగుపై మార్గనిర్దేశర చేయాలని నిర్ణయించామని అన్నారు. డిమాండ్ లేని వరి రకాల సాగును క్రమంగా తగ్గించాలని చెప్పారు. వినియోగదారులు, మిల్లర్లు కోరుకునే వరి రకాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎగుమతులకు అనుకూలమైన నిర్దిష్ట వరి రకాల సాగు విస్తరణపై దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క మార్గనిర్దేశం చేశారు. వానాకాలం సాగుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు పక్రియను కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రైతులకు నష్టాలు రాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేపట్టాలని సూచించారు.నాణ్యమైన బియ్యం ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలని నిర్ణయించామని చెప్పారు. రైతులకు లాభదాయకమైన, ఎగుమతి అవకాశాలు ఉన్న వంగడాలపై ప్రత్యేక ప్రోత్సా హకా లని పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలపై నిరంతర సమీక్షా సమావేశాలు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

**హైదరాబాద్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభమైంది. సోమవారం ఉదయం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసిన మంత్రి.. వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. వారంలో 6 రోజులు మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలు, రాగి జావాను అందిస్తున్నామని.. దాదాపు రూ.800 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్లో చదివితేనే ప్రభుత్వ పథకాలు అందుతాయనే రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు కావాలి కానీ ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూల్ వద్దు అనే భావన ఉందన్నారు. దాన్ని తొలగించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రూ.800 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

**మంచిర్యాల,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని టీఆర్‌ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. కొత్త బొగ్గు బావులు తెచ్చుకుంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని, మన హక్కైన డిపెండెంట్ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం చేయాల్సి ఉందన్నారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే.. వెంటనే సింగరేణికి బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను రద్దు చేసి, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను పెంచుతూ సింగరేణి ఉనికిని దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో చేపట్టిన బొగ్గుబాయి కార్యక్రమంలో భాగంగా.. కాసిపేట మైన్-1ను ఆమె సందర్శించారు. నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాసిపేట నుంచే వారం రోజుల పాటు సాగనున్న ఈ 'బాయి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా అవతరించిన టీఆర్‌ఎస్ కు సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే.. టీఆర్‌ఎస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్‌ఎంఎస్) కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. పాలసీలు రూపొందించాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంతే అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ.. కార్మిక రంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

# పవన్ కళ్యాణ్‌ను ఆడిస్తున్న బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కళ్యాణ్ వ్యతిరేకిస్తూ మాట్లాడటం కొత్తేమీ కాదని, గతంలోనూ మోడీతో సహా బీజేపీ నేతలు ఇదే తరహాలో తెలంగాణను అవమానించారని గుర్తుచేశారు. ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేస్తే, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని సాకారం చేశారని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారు? ఏ సినిమాలో నటిస్తున్నారు? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడమంటే సినిమాల్లో డైలాగులు చెప్పినంత సులువు కాదని.. నెహ్రూ, గాంధీ కుటుంబాల త్యాగాల చరిత్రను పవన్ శ్రద్ధగా చదువుకుంటే మంచిదని హితవు పలికారు. ప్రధాని మోడీ ఇవాళ రాకెట్ల ముందు నిలబడి ఫోటోలు దిగుతున్నారంటే, ఆ అంతరిక్ష రంగానికి పునాది వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తుంచుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ చాలా పెద్ద హీరో కావడానికి తెలంగాణ ప్రజలు కూడా కారణమని, ఇక్కడి ప్రేక్షకులు చూడబట్టే ఆయన సినిమాలు ఆడాయనే విషయాన్ని మరువరాదని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌కు అక్కడ చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని, వాటిపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉంది. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు, ఆ విషయంలో ఆయన చాలా చిన్నవాడు. అధికారం ఉందని తెలంగాణ గురించి ఎలా పడితే అలా మాట్లాడితే చూస్తూ ఊరుకోం' అని హెచ్చరించారు. రెండు రాష్ట్రాలు విడిపోయినా అన్నదమ్ములుగా కలిసి ఉండాలని తాము కోరుకుంటున్నామని, కానీ తెలంగాణలో రాజకీయ లబ్ది కోసం ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదని మహేష్ గౌడ్ అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పాలన సాగుతోందని.. ఏపీ సైతం మన వైపు చూసేలా ఇక్కడ పరిపాలన ఉందన్నారు. అయితే, తెలంగాణను కించపరుస్తూ పవన్ కళ్యాణ్ ఇంతలా మాట్లాడుతున్నా.. బీఆర్‌ఎస్ నేతలు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. వీరి మౌనం వెనుక బీజేపీ, బీఆర్‌ఎస్, పవన్ కళ్యాణ్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందం స్పష్టంగా అర్థమవుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.

## అమెరికా మిస్సోరిలో కుప్పకూలిన విమానం

### - ప్రమాదంలో 12 మంది దుర్మరణం



**వాషింగ్టన్,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**అమెరికాలోని మిస్సోరీ రాష్ట్రంలో ఓ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో అందులో ప్రయాణిస్తున్న 12 మంది చనిపోయారు. స్కైడైవింగ్ చేసే వారిని తీసుకెళ్తుండగా బట్లర్ మెమోరియల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఈదుర్ఘటన జరిగింది. ప్లేన్ టేకాఫ్ అయిన తర్వాత రన్‌వేకు సుమారు 300 గజాల దూరంలో క్రాష్ అయింది. చనిపోయిన వారిలో 11 మంది స్కైడైవర్లు, ఒక పైలట్ ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది: ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఆదివారం ప్రకటించారు. ఈ చారిత్రాత్మక ఒప్పందంపై వచ్చే శు క్రవారం (జూన్ 19) స్విట్జర్లాండ్‌లో ఇరు దేశాలు అధికారికంగా సంతకాలు చేయనున్నాయి. పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, టర్కీ దేశాలు ఈ శాంతి చర్చలలో కీలక మధ్యవర్తులుగా వ్యవహరించాయి.ఈ దౌత్యపరమైన ముందడుగును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ధ్రువీకరించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు!" అని ఆయన పోస్ట్ చేశారు. అంతేకాకుండా, హర్మూజ్ జలసంధిపై ఉన్న అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. వాణిజ్య నౌకల రాకపోకలకు జలసంధిని తిరిగి తెరుస్తున్నట్లు స్పష్టం చేశారు. "ప్రపంచ దేశాల నౌకలు.. మీ ఇంజన్లను స్టార్ట్ చేయండి. చమురును ప్రవహించనివ్వండి!" అంటూ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెం గరీబాబాది కూడా ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ ద్వారా ఈ ఒప్పందాన్ని, జూన్ 19 స్విట్జర్లాండ్ షెడ్యూల్‌ను అధికారికంగా ధ్రువీకరించారు.

## కేరళలో నిపా వైరస్ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

చర్యలను చేపట్టింది. ఇరు రాష్ట్రాల మధ్య నిరంతరాయంగా జరిగే రాకపోకల దృష్ట్యా ముందు జాగ్రత్తగా సరిహద్దులను అప్రమత్తం చేసినట్లు అధికారులు తెలిపారు. నీలగిరి జిల్లా కలెక్టర్ లక్ష్మి భవ్య తన్నీరు ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ సిబ్బంది రంగంలోకి దిగారు.తాళూర్, నాడుగని, నంబియార్‌కున్ను, సోలాడి, పట్టవాయల్ వంటి కీలక సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక వైద్య బృందాలను మోహరించారు. కేరళ నుంచి వచ్చే ప్రయాణికులు, పర్యాటకులలో నిపా వైరస్ లక్షణాలు ఉన్నాయా.. లేదా..? అని నిశితంగా స్క్రీనింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా వ్యాపార, ఉపాధి నిమిత్తం ప్రతిరోజూ కేరళకు వెళ్లి వచ్చే సరిహద్దు గ్రామాల ప్రజలు, వలస కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రైవేట్ ఆస్పత్రులను యంత్రాంగం అప్రమత్తం చేసింది.నిపా వైరస్ లక్షణాలతో కూడిన ఏ ఒక్క అనుమానిత కేసు వచ్చినా వెంటనే ఆరోగ్య శాఖకు సమాచారం అందించాలని వైద్య సంస్థలకు ఆదేశాలు జారీ అయ్యాయి. కేరళ నుంచి వచ్చే వారికి జ్వరం లేదా శ్వాసకోశ సమస్యలు ఉంటే స్వచ్ఛందంగా వైద్య సహాయం తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో ఇప్పటివరకు ఎలాంటి నిపా వైరస్ ముప్పు నిర్ధారణ కాలేదని, ఈ చర్యలన్నీ కేవలం ముందస్తు జాగ్రత్తలు మాత్రమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని ఆమె కోరారు. కేరళలో మారుతున్న పరిస్థితులను తాము నిరంతరం సమీక్షిస్తున్నామని, జిల్లా యంత్రాంగం ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధతతో ఉందని తెలిపారు.

## శ్రీశైలంలో కిషన్ రెడ్డి దంపతులు

**శ్రీశైలం,జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను సోమవారం ఉదయం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. కిషన్ రెడ్డి దంపతులు శ్రీ స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అర్చకులు వేద ఆశీర్వచనాలు పలుకగా, ఈవో స్వామి వార్ల శేష వస్త్రాలు, ప్రసాదాలను బహూకరించారు.

## తెలంగాణ ఉద్యమం నాలో స్ఫూర్తి నింపింది

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నిరాకరించిన విషయాన్ని మరోసారి ప్రస్తావించారు. అమరులకు నివాళులు అర్పించడానికి పర్మిషన్ కావాలా అంటూ కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అగౌర వపరుస్తుంది. ఇది నా నేల కాదా ? నా దేశం కాదా? అంటూ నిలదీశారు. క్రిమినల్ పార్టీలతో పోరాటామని స్పష్టం చేశారు.పార్టీ ప్రయోజనాల కంటే దేశ సమగ్రతకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నా మని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు జనసేన ఏనాడు అడ్డు చెప్పలేదని, ఏపీని విభజించిన తీరును మాత్రం వ్యతిరేకించానని వెల్లడించారు.

లక్ష మంది సభ్యత్వంతో ప్రారంభమైన పార్టీ నేడు 20 లక్షల కు పైగా సభ్యత్వాలు వచ్చాయని వివరించారు. దేశ స్ఫూర్తిని ప్రతితరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జాతీయవాదాన్ని అర్థం చేసుకోవాలంటే ఢిల్లీ కేంద్రంగానే మాట్లాడాలని పేర్కొన్నారు.

## తెలంగాణలో 18 నుంచి భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణెళి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 9 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అన్ని విభాగాలు తాము జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాయి. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లాలని గతంలోనే ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని అధికారులు, జిల్లా కలెక్టర్లపై తనకు నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని సీఎం ఆదేశించారు. వారిపై క్రమశిక్షణా ఉల్లంఘన చర్యలు ఎందుకు తీసుకోకూడదో.. వెంటనే వివరణ కోరాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులను ఉపేక్షించవద్దని హెచ్చరించారు.

ఇప్పటికీ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే.. వెంటనే ఆ జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ కొత్తగా గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను కూడా చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యా, వైద్య విభాగాల్లో అన్ని స్థాయిల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి కాలేజీల వరకు, పీహెచ్ సీ నుంచి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వరకు ఉద్యోగులందరికీ ఇదే అటెండన్స్ విధానం పాటించాలన్నారు. రాష్ట్రస్థాయిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా వెంటనే ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై వెంటనే సమీక్ష జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలపై ఉక్కుపాదం


**పరకాలలో ఎరువులు, విత్తనాల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు**

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద చర్యలు తప్పవు : అధికారులు**



**పరకాల, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు పరకాల పట్టణంలో సోమవారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరకాల సీఐ క్రాంతి కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ ఆదిరెడ్డి, ఏవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయ కేంద్రాలను పరిశీలించారు. పట్టణంలో ఉన్న దాదాపు 15 ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను అధికారులు సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. రైతులు వ్యవసాయ సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లు లేకుండా కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకోవడం కష్టమవుతుందని తెలిపారు. అలాగే అనుమానాస్పదంగా కనిపించే విత్తనాలు లేదా ఎరువుల గురించి వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, రైతుల కష్టార్జిత సంపాదనను దోచుకునే నకిలీ వ్యాపారులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని వెల్లడించారు. పరకాల పరిసర ప్రాంతాల రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు. రైతుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని వ్యవసాయ రంగంలో పారదర్శకతను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఆర్డీవో



**పరకాల, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకన్న అన్నారు. సోమవారం పరకాల ఆర్డీవో కార్యాలయంలో ఆయన అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పరకాల రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలు, ఫిర్యాదులు, వినతిపత్రాలను అధికారులు స్వీకరించి సంబంధిత అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 11 అర్జీలు అందగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆర్డీవో వెంకన్న అధికారులను ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. అలాగే ప్రజలకు సంబంధించిన సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మరియు అర్జీదారులు పాల్గొన్నారు.

# మూతపడిన పాఠశాలకు మళ్లీ జీవం

**విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షుడు మడికొండ రఘుపతి**



**గోరికొత్తపల్లి, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలంలోని రామగుండాలపల్లి గ్రామంలో కొంతకాలంగా మూతపడిన ప్రభుత్వ పాఠశాల ఈ విద్యా సంవత్సరంలో తిరిగి పునఃప్రారంభం కావడం గ్రామంలో ఆనందోత్సాహాలను నింపింది. గ్రామ ప్రజలు, యువకులు, ప్రజాప్రతినిధులు మరియు విద్యాశాఖ అధికారుల సమిష్టి కృషితో పాఠశాల మళ్లీ విద్యార్థుల కిలకిలారావాలతో కళకళలాడుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రాజేందర్, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షుడు మడికొండ రఘుపతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "పైరుకు పచ్చదనం ఎంత ముఖ్యమో, గ్రామానికి పాఠశాల అంతే ముఖ్యమని" పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి విద్యే పునాది అని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. పాఠశాల పునఃప్రారంభానికి ప్రత్యేక చొరవ తీసుకున్న యువకుడు జూపాక మహేష్‌ను అధికారులు అభినందించారు. అలాగే గ్రామ సర్పంచ్ ఏడెల్లి మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్ సుమలత, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు చేసిన కృషిని కొనియాడారు. ప్రత్యేకంగా గ్రామ పిల్లల భవిష్యత్తు కోసం ఎలాంటి వేతనం లేకుండానే స్వచ్ఛందంగా ఉపాధ్యాయుడిగా సేవలందించేందుకు ముందుకు వచ్చిన బీఈడ్ గ్రాడ్యుయేట్ ముడుతనపెల్లి రాకేష్‌ను కార్యక్రమంలో ఘనంగా అభినందించారు. ఆయన సేవాభావం ఇతర యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాఠశాల పునఃప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యా వెలుగులు మళ్లీ విరజిమ్ముతున్న ఈ సందర్భం రామగుండాలపల్లి ప్రజలకు ఒక ప్రత్యేకమైన సందర్భంగా నిలిచింది.



# గడ్డం కేశవమూర్తికి ఘన సన్మానం



**హనుమకొండ టౌన్, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ గడ్డం కేశవమూర్తిని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సత్కరించి, బొకే అందజేశారు. వరంగల్ వాయిస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేశవమూర్తి ఎన్నిక పట్ల సంతోషం వ్యక్తం చేశారు. యూనియన్ పటిష్టతకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేయాలని వెంకటేశ్వర్లు సూచించారు. ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో తపాలా ఉద్యోగుల సంఘం హనుమకొండ డివిజన్ ప్రెసిడెంట్ పెరుమానుల తిరుపతి, సహాయ కార్యదర్శి బూర వెంకటేష్, సిహెచ్ సాంబయ్య, ఎండి యూస్ఫుద్దీన్, పి.హనుమాచారి తదితరులు పాల్గొని కేశవమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**కల్లూరు, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కల్లూరు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కల్లూరు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయురారోగ్యాలు కలిగి జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కల్లూరు బస్టాండ్ వద్ద ప్రయాణికులకు చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు పసుమర్తి చందర్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు సిరాజుద్దీన్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోట్రూ అర్జున్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు, ఉబ్బన రాంబాబు, యాసా నాగమణి శ్రీకాంత్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, ఆళ్లకుంట నరసింహారావు, ధారా రంగా, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య రంగంలో ఐక్య పోరాటాలు : తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్



ఎండి. ఫసియోద్దీన్( రాష్ట్ర అధ్యక్షులు)





కె.యాద నాయక్.(రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.)



భూపాల్. (రాష్ట్ర గౌరవ అధ్యక్షులు)

**బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి.. సమస్యలు పరిష్కరించకుంటే ఐక్య పోరాటాలు తప్పవు!**

**హైదరాబాద్, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమవారం హైదరాబాద్‌లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియుద్దీన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ పలు ముఖ్యమైన డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. **బడ్జెట్ కేటాయింపులు:** రాష్ట్ర ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకు బడ్జెట్‌లో వైద్య ఆరోగ్య రంగానికి అధిక నిధులు కేటాయించాలి. ఉద్యోగాల భర్తీ, క్రమబద్ధీకరణ ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేసి పని ఒత్తిడి తగ్గించాలి. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి. వేతనాలు, పీఆర్సీ 104 ఉద్యోగులకు రావలసిన 15 నెలల పెండింగ్ వేతనాలు, అన్ని కేడర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. 2023 జూలై 1 నుండి రావలసిన రెండవ పీఆర్సీని 51% ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. అలాగే పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ప్రతినిధులు హెచ్చరించారు. అనంతరం ఈ తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. **నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక:** సమావేశం అనంతరం యూనియన్ నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్, రాష్ట్ర కోశాధికారి వి.భూలక్ష్మి ఈ కమిటీతో పాటు ఉపాధ్యక్షులుగా కే బలరాం, ఏ కవిత, జే సుధాకర్, వి విజయవర్ధన్ రాజు, జె కొండల్ రావు, ఎస్ హరిశంకర్; కార్యదర్శులుగా ఎస్ నవీన్ కుమార్, ఎం యాదగిరి, డి కీరణ్మయి, కె.రమేష్, గిరి యాదయ్య, ఏం ఆదిత్య, 33 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



వి.భూలక్ష్మి. (రాష్ట్ర కోశాధికారి)

# సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

**- ప్రజావాణిలో ప్రజల వినతులు స్వీకరించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్: ప్రజలకు పారదర్శక సేవలందించాలని సూచన**





**కల్లూరు, జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల నుండి వచ్చిన వినతుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులకు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ వివిధ గ్రామాలు, మండలాల నుండి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్యుత్, పౌర సరఫరాలు తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. ప్రజలు సమర్పించిన అర్జీలను సబ్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల స్వభావాన్ని తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి వేగవంతమైన పరిష్కారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా ప్రజావాణి వేదిక ద్వారా తెలియజేసి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 17న మున్నూరుకాపు ప్రజాప్రతినిధుల అభినందన సత్కారసభ

**హైదరాబాద్, జూన్ 15(పి సి డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వంలో నూతనంగా నియమితులైన మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు ఈ నెల 17వ తేదీన బుధవారం హైదరాబాద్, రవీంద్రభారతిలో అభినందన సత్కార సభ నిర్వహిస్తున్నట్లు మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తంరావు, ప్రధానకార్యదర్శి పెద్ది పెంటయ్య, కార్యక్రమ కన్వీనర్ మంగళారపు లక్ష్మణ్, కో-కన్వీనర్ ఈసంపెల్లి వెంకన్న తెలిపారు. సోమవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు (బీసీ సంక్షేమం, అభివృద్ధి) వి.హనుమంత రావు, మహిళా కమీషన్ చైర్ పర్సన్ గద్వాల విజయలక్ష్మీ, మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, వైస్ చైర్మన్ అల్లం భాస్కర్ లకు ఈ సందర్భంగా సత్కారం ఉంటుందన్నారు. కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్సీ దండె విఠల్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. మున్నూరుకాపులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# 17 నుండి 18 వరకు హైదరాబాదులో లీయాఫీ సర్వసభ్య సమావేశం




**హైదరాబాద్, జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లీయాఫీ - 1964) 17 నుండి18 వరకు జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని హైదరాబాదులో రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈనెల 17న ప్రారంభ సమావేశాన్ని హైదరాబాదులోని నాగోల్ లో గల శుభం కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేశారు. ఏజెంట్ల సంక్షేమం, ఐక్యత కోసం దేశంలోనే ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన లీయాఫీకి ఎల్ఐసి లో ఉన్నతమైన గుర్తింపు ఉంది. బీమా రంగంలో డిజిటల్ ప్రవర్తన పై చర్చించడం, వినియోగదారుల సేవా ప్రమాణాలను మెరుగుపరచడం, ఏజెంటు, పాలసీదారుల సమస్యలపై చర్చించడం, ఏజెంట్లకు ఉన్నత ప్రమాణలతో కూడిన కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం తదితర అంశాలను ఈ జనరల్ కౌన్సిల్ సమావేశంలో లీయాఫీ ప్రముఖులు చర్చిస్తారు. ఈ సమావేశానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 3000 పైగా సభ్యులు హాజరుకానున్నట్లు లీయాఫీ సంస్థ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఎస్ బీ శ్రీనివాస చారీ సెక్రటరీ జనరల్ గా నియమితులయ్యారు. చైర్మన్ కాన్స్టిట్యూషనల్ కమిటీ కి బీ ఎన్ చారీ, రిసెప్షన్ కమిటీ చైర్మన్ గా సింగారపు శ్రీనివాస్, ప్రెస్ అండ్ పబ్లిసిటీ కమిటీ చైర్మన్ గా షేక్ షాజహాన్, ఉపాధ్యక్షులుగా ఎంఎస్ మూర్తి, కోశాధికారిగా బి శ్రీరామ్ లను నియమించారు.

# అన్నదానం మహా దానం: బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ రావు



**హైదరాబాద్, జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్రమైన అమావాస్య సందర్భంగా, హైదరాబాద్‌లోని కోటి, రాణి పార్క్ సమీపంలో ఉన్న శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో చండీ హోమం నిర్వహించబడింది. ఈ పవిత్రమైన ఆచారంలో పాల్గొని, శాంతి, శ్రేయస్సు, రక్షణ, సమాజ సంక్షేమం కోసం చండీ దేవి ఆశీర్వాదం పొందడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. హోమం అనంతరం, భక్తులు, సాధారణ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. మత, సామాజిక సేవ పట్ల తమ నిబద్ధతలో భాగంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ రావు, ఆలయ కమిటీతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, మతపరమైన కార్యక్రమాలలో పాల్గొని, అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి తమ సహకారం అందించిన భక్తులు, వాలంటీర్లు, మద్దతుదారులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సాధికారతకు మరో అడుగు మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ముగ్గు పోసిన సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు...




**మల్లంపల్లి మండల ప్రతినిధి జూన్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి మండల కేంద్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం మల్లంపల్లి గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు గారి ఆధ్వర్యంలో ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలకు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు మరియు స్వయం ఉపాధి అవకాశాల కోసం ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలక మని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందన్నారు. ఉప సర్పంచ్ అంకం సురేష్, వార్డు సభ్యుడు కొంగరి నరేందర్, పీఆర్ ఏఈ లతా, మల్లాచారి, హెల్త్ & మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డా. ఆనందపు రవిబాబు, శ్రీకాంత్ రెడ్డి, కక్కర్ల సాంబయ్య, వనమా శ్రీనివాస్, తాళ్లపెల్లి సాంబయ్య తదితరులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్







**కరీంనగర్ టౌన్ జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపడుతున్న అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా 36వ డివిజన్‌లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డివిజన్‌లోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, మురుగు కాలువలు, చెత్త సేకరణ కేంద్రాలను సందర్శించిన మేయర్ అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించడంతో పాటు మురుగు కాలువల్లో నీటి నిల్వలు లేకుండా నిరంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. నగరంలోని ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉండేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని మేయర్ పేర్కొన్నారు. దోమల వ్యాప్తిని నివారించేందుకు ఫాగింగ్, యాంటీ లార్వా మందుల పిచికారీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, "పరిశుభ్రమైన కరీంనగర్ నిర్మాణం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరం. చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలి. ప్రతి పౌరుడు తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే స్వచ్ఛమైన నగరాన్ని నిర్మించగలుగుతాం" అని అన్నారు. అనంతరం 22వ డివిజన్‌లో ఇటీవల కురిసిన గాలివాన కారణంగా విరిగిపడిన చెట్ల తొలగింపు పనులను మేయర్ పరిశీలించారు. రహదారులపై పడిన చెట్ల వల్ల ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా నగరపాలక సంస్థ నిరంతరం పనిచేస్తోందని మేయర్ తెలిపారు. నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన, పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్, 22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, డివిజన్ ప్రజలు, నగరపాలక సంస్థ అధికారులు, పారిశుధ్య సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







## జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ...

## స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకుంటూ...

**హైదరాబాద్ జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో 1975 నుండి 2026 వరకు పదవ తరగతి చదివిన విద్యార్థులు కలిసి సుమారు 3000 నుండి 5వేల మంది విద్యార్థులు ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకే వేదిక పై పూర్వ విద్యార్థుల కలయిక చిన్ననాటి జ్ఞాపకాలు పాఠశాల అనుభవాలు గురువుల బోధనలు గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలతో గడపడం ఎంతో సంతోషంగా ఉందని, మన బడిలో మన జ్ఞాపకాలు సమస్త పూర్వ విద్యార్థుల సందడి పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని పాత స్నేహితులను మరింత బలపరుచుకోవడం, సమాజసేవ కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం పై చర్చించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, విద్యార్థుల విజయాలు ఉద్యోగాలు వ్యాపారంగంలో సాధించిన ప్రగతిని పంచుకోవడం, స్నేహం శాశ్వతం జ్ఞాపకాలు చిరస్థాయం అనే భావనతో అందరూ ఆనందంగా గడపడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, కాలం ఎంత దూరం చేసిన పాఠశాల అనుబంధం ఎన్నటికీ చెరిగిపోదని పూర్వ విద్యార్థుల సమ్మేళనం అనేది కేవలం కలయిక కాదు మనసులను మళ్లీ దగ్గర చేసే ఆప్యాయ వేదిక అందరం కలుద్దాం ఆనందంగా ఉందామని పాత జ్ఞాపకాలను మర్చిపోకుండా, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలబడదామని, పూర్వ విద్యార్థుల ఆత్మ సమ్మేళనం అనేది కేవలం ఒక సమావేశం మాత్రమే కాదు మధుర జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసుకుంటూ స్నేహ బంధాలను పునరుద్ధరుచుకునేందుకే అపూర్వమైన వేడుక విద్యార్థి దశలో కలిసి గడిపిన మధుర క్షణాలు గురువుల బోధనలు పాఠశాల అనుభవాలు ఈ సమ్మేళనం ద్వారా మరోసారి కండ్ల ముందు నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాబోధన వ్యాపార రంగాల్లో సాధించిన విజయాలను పరస్పరం పంచుకుంటూ ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని సంకల్పించారు. గురువులకు ఘనంగా సన్మానిస్తూ వారి సేవలను స్మరించుకున్నారు. ఆత్మీయ కలయిక పాత స్నేహితులను మరింత బలోపేతం చేయడమే కాకుండా సమాజాభివృద్ధికి మరియు పాఠశాల పురోగతికి పూర్వ విద్యార్థుల సహకారం అందించే వేదికగా నిలుస్తుందని అన్నారు. జ్ఞాపకాలను నెమరు వేసుకుందాం మన బంధాలను చిరకాలం కొనసాగిద్దాం అనే సందేశంతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య విజయవంతంగా జరిగింది, ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పామెన భీం భరత్, తెలంగాణ హైకోర్టు మాజీ గవర్నమెంట్ లీడర్ లింగాల సుధీర్, కే. సత్తయ్య ఏసిపి ఇంటెలిజెన్స్, డాక్టర్. సత్తయ్య, హైకోర్టు న్యాయవాది పి. కృష్ణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎప్పటికీ ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవాలని కోరారు.

# కోతి రాంపూర్ సెక్టర్‌లో అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' ర్యాలీ



## అంగన్‌వాడీల్లో ప్రైవేటుకు దీటుగా, కార్పొరేట్ స్థాయి విద్య.. సిడిపిఓ కవిత..



**కరీంనగర్ జిల్లా జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ కోతిరాంపూర్ సెక్టార్ పరిధిలోని లక్ష్మి నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల పునఃప్రారంభాన్ని అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు , కార్పొరేటర్లు మాసం గణేష్ , దేవసాని సరస్వతీ సత్యనారాయణ కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసీడీఎస్ సిడిపిఓ కవిత మాట్లాడుతూ, నేటి నుండి అంగన్‌వాడీ కేంద్రాలు పునఃప్రారంభమైనట్లు ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని ఆమె స్పష్టం చేశారు. కేంద్రాల్లో ప్రవేశపెట్టిన కొత్త ప్రీ-స్కూల్ కరికులమ్, లభిస్తున్న మౌలిక సదుపాయాలు పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడి ప్రీ-స్కూల్ యాక్టివిటీస్ ద్వారా పిల్లల్లో మేధోశక్తి పెరగడమే కాకుండా, మంచి అలవాట్లు, తోటి పిల్లలతో కలిసిమెలిసి ఉండే గుణం అలవడుతుంది." అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న 38వ డివిజన్ కార్పొరేటర్ దేవసాని సరస్వతి - సత్యనారాయణ, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలలో కొత్తగా పిల్లల నమోదు (అడ్మిషన్లు) పెంచేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి అద్భుతమైన పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. విద్యారంభ సర్టిఫికెట్ల పంపిణీకార్యక్రమం ముగింపులో భాగంగా, అంగన్‌వాడీ విద్యను పూర్తి చేసుకుని ప్రాథమిక పాఠశాలల్లో చేరడానికి సిద్ధంగా ఉన్న 5 ప్లస్ (5+) సంవత్సరాల పిల్లలకు ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా 'విద్యారంభ సర్టిఫికెట్లను' పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ కవితతో పాటు, కార్పొరేటర్లు మాసం గణేష్, దేవసాని సరస్వతి - సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎస్. అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆర్పీలు, ఏఎన్ఎం, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 1969 తెలంగాణ ఉద్యమకారుల జిల్లా నూతన కమిటీ ఎన్నిక..






**కరీంనగర్ జిల్లా జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** 1969 తెలంగాణ ఉద్యమకారుల సమావేశం కరీంనగర్‌లో రాష్ట్ర అధ్యక్షుడు చక్రపాణి రామరాజు, జిల్లా అధ్యక్షుడు తాటె మనోహర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షుడిగా మోసం అంజయ్యను ఎన్నుకోగా, సలహాదారులుగా తాటె మనోహర్, డా. డి. విద్యాసాగర్‌లను నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా కత్తురోజు రాజమణి, జనరల్ సెక్రటరీగా కంకటి కనుకయ్య, కోశాధికారిగా సిరికొండ వెంకటేశంలు ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా ఎస్. సంపత్ కుమార్, ఊర్ల అంజలిలను ఎంపిక చేశారు.జాయింట్ సెక్రటరీలుగా చిందు మల్లయ్య, వంగల గణపతిరెడ్డిలను నియమించగా, జిల్లా ఆర్గనైజర్‌గా జి. కిషన్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యుడిగా గుజ్జేటి లక్ష్మయ్యకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పడం, ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు. నూతన కమిటీ సభ్యులు సంస్థ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.


# ఆర్టిఐ దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే జరిమానా తప్పదు

## • సామాజిక ఉద్యమకారుడు వావిలాల రాజశేఖర్ శర్మ



**హైదరాబాద్ జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశంలో ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించిన సమాచార హక్కు చట్టం 2005 లోని సెక్షన్ 20 ప్రభుత్వ అధికారులపై జవాబుదారీతనం పెంచడంలో కీలకపాత్ర పోషిస్తుందని స్థానిక సామాజిక ఉద్యమకారుడు వావిలాల రాజశేఖర్ శర్మ పేర్కొన్నారు.ప్రజలు సమర్పించిన ఆర్టిఐ దరఖాస్తులకు సమయానికి స్పందించకపోతే లేదా సరైన సమాచారం ఇవ్వకపోతే సంబంధిత ప్రజా సమాచార అధికారులపై సమాచార కమిషనర్ జరిమాన విధించే అధికారం కలిగి ఉందని తెలిపారు.చట్ట ప్రకారం సరైన కారణం లేకుండా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం చేసినా..అసంపూర్ణ లేదా తప్పుదారి పట్టించే సమాచారం ఇచ్చినా రోజుకు రూ.250 చొప్పున గరిష్ఠంగా 25 వేల వరకు జరిమానా విధించవచ్చని వివరించారు.సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టడం ఆర్టిఐ దరఖాస్తులను స్వీకరించకుండా..నిరాకరించడం వంటి అంశాలపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.సెక్షన్ 20 అమలుతో కేంద్ర ప్రభుత్వశాఖల వరకు పనితీరులో పారదర్శకత పెరిగిందని అభిప్రాయపడ్డారు.గ్రామపంచాయతీల నుంచి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ శాఖల వరకు అధికారులు ఆర్టిఐ దరఖాస్తులపై మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ప్రజలకు సమాచారం అందించడంలో నిర్లక్ష్యం చేస్తే చట్టపురమైన చర్యలు తప్పవన్న అవగాహన అధికారుల్లో పెరిగిందని చెప్పారు.కానీ ఇంకా కొన్ని ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికీ ఆర్టిఐ దరఖాస్తులకు సమయానికి స్పందించకపోవడం అసంపూర్ణ సమాచారం ఇవ్వడం,ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం వంటి ఆరోపణలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసే అధికారులపై సమాచార కమిషన్లు కఠిన చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి బలమైన ఆయుధమని,అధికారులు చట్టాన్ని గౌరవించి ప్రజలకు పూర్తి సమాచారం అందించాలని ఆయన సూచించారు.ప్రతి పౌరుడు ఆర్టిఐ చట్టంపై అవగాహన పెంపొందించుకొని తమ హక్కులను వినియోగించుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలకు మద్దతుగా నిలుస్తానన్న మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ..






**కరీంనగర్ టౌన్ జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకుడు మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ప్రభుత్వ నిధులు సకాలంలో అందకపోవడంతో పాఠశాల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, నిధుల లేమి కారణంగా కొత్త భవన నిర్మాణం కూడా పూర్తి కాకుండా ఆగిపోయిందని ఉపాధ్యాయుడు వివరించారు. అలాగే ఉపాధ్యాయుల జీతాలు కూడా అనేక నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యలను శ్రద్ధగా విన్న అబ్బాస్ సమీ, పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తానన్నారు. అంతేకాకుండా, ప్రభుత్వం నుంచి స్పందన ఆలస్యమైన పక్షంలో తానే స్వయంగా ఒక ఉపాధ్యాయుడిని నియమించి, వారి వేతనాన్ని స్పాన్సర్ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఆయన చేసిన ఈ ప్రకటనను ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో ఎస్సీ సెల్ నూతన కమిటీ ఎంపిక ప్రక్రియ ప్రారంభం జిల్లా అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతికి ఘన సత్కారం



**మల్లంపల్లి మండల ప్రతినిధి జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకల అశోక్ సూచనలతో మల్లంపల్లి మండలంలో ఎస్సీ సెల్ నూతన కమిటీ ఎంపిక ప్రక్రియ చేపట్టారు.మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు, ములుగు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల ఎస్సీ సెల్ కమిటీ పదవులకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ఎస్సీ సామాజిక వర్గ నాయకులు మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతనంగా ములుగు జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మట్టేవాడ తిరుపతిని మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంకం సురేష్, వార్డ్ సభ్యులు మహేందర్, కొంగర నరేందర్, మంద కుమార్, తాళ్లపల్లి సాంబయ్య, బద్రి, తాళ్లపల్లి అంబేద్కర్, తాళ్లపల్లి రాజు, ఎంపెల్లి గాంధీ, కొంగరి రమేష్, వర్షం ఎల్లయ్య, కొంగరి ప్రకాష్, మంద చింటూ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్ ఘనంగా నిర్వహణ..






**కరీంనగర్ జిల్లా జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని ఈద్గా అహ్మద్‌లో స్ట్రక్చర్ ఎ.ఆర్.సి కన్‌స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్ ప్రీమియర్ లీగ్ (కెపీఎల్) ఫైనల్స్ పోటీలు ఆదివారం ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎఐఎంఐఎం కరీంనగర్ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ సయ్యద్ బర్కత్ అలీ, ఎఐఎంఐఎం సంయుక్త కార్యదర్శి, కార్పొరేటర్ అతీఫ్ అతీనా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన సోలార్ సొల్యూషన్ జట్టు విజేతగా నిలవగా, స్ట్రక్చర్ ఎ.ఆర్.సి కన్‌స్ట్రక్షన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం ముఖ్య అతిథులు విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు అందజేసి అభినందనలు తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్‌ను షఫిక్, అబిద్ మరియు వారి బృందం విజయవంతంగా నిర్వహించగా, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మ్యాచ్‌లను ఆస్వాదించారు.

# ఎస్ఐఆర్ పై బిఎల్ఎలకు శిక్షణా కార్యక్రమం పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..







**గంగాధర జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని ఎల్‌కే గార్డెన్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) పై బిఎల్ఎల శిక్షణా కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ (బిఎల్ఎ) కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో బిఎల్ఎల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, కరీంనగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ చేసిన కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్..



**కరీంనగర్ టౌన్ జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బడి బాట – మనబడి మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా... 49వ డివిజన్ పరిధిలోని కురుమవాడలో గల రాంనగర్ ప్రభుత్వ హైస్కూల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులను పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ లక్ష్మీ ప్రకాష్ మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని, ఉపాధ్యాయులు మరింత కృషి చేసి స్కూల్లో విద్యార్థుల సంఖ్యను (ఎన్‌రోల్‌మెంట్) పెంచాలని కోరారు. అలాగే, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో త్వరలోనే పాఠశాలలో శుద్ధి చేసిన తాగునీటి కోసం ఆర్‌ఓ ప్లాంట్‌ను, విద్యార్థుల సౌకర్యార్థం నూతన మరుగుదొడ్లను నిర్మిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రయ్య, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, చంద్రకళ, శోభారాణి, రమాదేవి, ప్రభాకర్ రెడ్డి, మంజుల, గాయత్రీ దేవి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రూ.50 వేల ఆర్థిక సాయం చేసిన ఎన్ఆర్ఐ తోట సత్యం



**రామడుగు, జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు గ్రామానికి చెందిన, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐ తోట సత్యం గ్రామంలోని అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురికి రూ.50 వేల ఆర్థిక సాయం అందించి తన సేవాభావాన్ని చాటుకున్నారు.గ్రామానికి చెందిన ధామరి మల్లవ్వ, కూన అంజవ్వ, ఉత్తమ్ నాంపల్లి, లోకొంజు రాములు, వేముల గంగమ్మ, వేముల భాగ్య, మామిడి పద్మ, మహమ్మద్ సనా, ఈగ నర్సయ్య తదితరులు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త సముద్రాల శ్రీనివాస్ ఈ విషయాన్ని తోట సత్యం దృష్టికి తీసుకెళ్లారు.దీనికి వెంటనే స్పందించిన తోట సత్యం బాధితుల వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయ కార్యక్రమాన్ని సముద్రాల శ్రీనివాస్, చందా అనిల్, కర్నె శ్రీనివాస్, రామడుగు అశోక్ చేతుల మీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు, గ్రామస్తులు తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించి సహాయం అందించిన తోట సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఆయన చేస్తున్న సేవలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.

PCW తెలుగు దినపత్రిక

మంగళవారం 16 జూన్ 2026

# ప్రీ ప్రైమరీ తరగతి గది ప్రారంభోత్సవం



**నడికూడ, జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ ప్రీ ప్రైమరీ తరగతి గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు మరియు రాయపర్తి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతిని ప్రారంభించడం శు భపరిణామమని దీనిని తల్లిదండ్రులు ఉపయోగించుకొని ప్రైవేటు పాఠశాలకు పిల్లలను పంపకుండా ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కోరారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు గులాబీ పువ్వులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజ్ కుమార్, పుల్లూరి రామకృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ అంగన్వాడి టీచర్ నందిపాటి సంధ్య, సి ఆర్ పి రఘుపతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

**- పెద్ద ఎత్తున విద్యార్థులు చేరాలని పిలుపు నివ్వండి.**

**- కల్లూరు జితేందర్ రెడ్డి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాల పంపిణీ.**

**- ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థులు.**



**తొర్రూరు ప్రతినిధి, జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏ విద్యార్థికైనా పాఠ్యపుస్తకాలు ఉచితంగా వస్తాయి అంటే ఎవరైనా ఆనందం వ్యక్తం చేస్తారు. ఉచిత పంపిణీ చేసిన దాతలకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. జనగాం జిల్లా, దేవరుప్పులమండలం కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న వివిధ గ్రూపుల విద్యార్థులకు జిల్లా విద్య అధికారి కల్లూరు జితేందర్ రెడ్డి చేతుల మీదుగా ఉచిత పాఠ్య పుస్తకాల ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ,నోట్ బుక్ లు ,దుస్తులు మరియు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం కూడా ప్రభుత్వం ఈ సంవత్సరం విద్యార్థులకు అందించేందుకు సన్నహాలు చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని డీఐఈఓ సూచించారు. ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలు కూడా ప్రైవేటు కాలేజీల లాగానే విద్య నేర్పేందుకు అన్ని రకాల వసతులు కల్పించేందుకు పోటీ పడుతున్నాయని ప్రభుత్వం కూడా ప్రభుత్వ కళాశాలలకి మొగ్గు చూపుతుందని విద్యార్థులకు విద్య బోధించేందుకు ఉన్నతమైన విద్యను బోధించే వారిని నియమిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన విద్యార్థులకు సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో సౌకర్యవంతమైన ల్యాబ్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం అడ్మిషన్లు కొనసాగుతున్నాయని విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరుణాకర్, నరేష్, సైదులు ,మహేష్, ఉదయ్, శ్రీకాంత్ ,శ్రీనివాస్, రవీందర్, రహీమున్నీసా, సలేహా భాను,రాధిక, చైతన్య, అనురాధ, భవాని అధ్యాపకేతర బృందం వెంకటేశ్వర్లు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య ఎఫెక్ట్..... పాఠశాలల్లో తగ్గిన విద్యార్థుల సంఖ్య....



**నడికూడ, జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** 20026- 27 సంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు 15 వ తేది నుండి ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు....ఈ నెల 12 వ తేదిన పాఠశాలలు రీ ఓపెనింగ్ కావాల్సిన ఉండగా వేసవి సెలవులను 15 వరకు ప్రభుత్వం పొడగించిగా 15 వ తేదీ న పాఠశాలలు రీ ఓపెనింగ్ అయ్యాయి..అమావాస్య రోజున విద్యార్థులను పాఠశాలకు పంపడం పై పలు అభిప్రాయాలను వ్యక్త పరుస్తూ సోషల్ మీడియాలో ప్రచారం కావడం తల్లి దండ్రులు కూడా విద్యార్థులను 15 వ తేది అమావాస్య రోజు పాఠశాలలకు పంపించలేకపోయారని తెలుస్తుంది. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మొదటి రోజు ప్రతీ సంవత్సరం ఉండాల్సిన విద్యార్థుల సంఖ్య కాంటే తగ్గిందని అమావాస్య ఎఫెక్ట్ పడిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# 'సర్' ప్రక్రియలో బీఎల్వోలే కీలకం

**- కర్నూలు నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఓటర్ల ముసాయిదా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ - సర్) ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారుల (బీఎల్వోలు) పాత్ర అత్యంత కీలకమని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా 93వ పోలింగ్ బూత్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ ప్రాంతంలో జరుగుతున్న ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాలను ఎలా పూరిస్తున్నారో స్వయంగా పరిశీలించి, వివరాలు నమోదు చేసే విధానాన్ని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. 2002 ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని, ప్రస్తుత ఓటరు జాబితాను సరిపోల్చి పారదర్శకమైన ముసాయిదా జాబితా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారు, ద్వంద్వ ఓటు హక్కు కలిగిన వారి పేర్లను తొలగించి, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ ఫారంలో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్‌తో పాటు తల్లి, తండ్రి లేదా సమీప బంధువుల ఓటరు గుర్తింపు కార్డు (ఈపిక్రై) నంబర్లను నమోదు చేయాలని సూచించారు. 2002 ఓటరు జాబితాలో మ్యాపింగ్ కాని వారు భారత ఎన్నికల సంఘం సూచించిన 11 ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకదాన్ని తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. 2002 ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకోవడానికి ఓటర్లు https://voters.eci.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి, "సెర్చ్ యువర్ నేమ్ ఇన్ లాస్ట్ ఎస్ ఐ ఆర్" ఆప్షన్ ద్వారా తనిఖీ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, బీఎల్వోలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ ఆర్డీవోకు వినతిపత్రాన్ని సమర్పించిన ఇంటి స్థలాలను కోల్పోయిన బాధితులు

- **ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూములను సదనుచేశారు**
- **ఆర్డీవోతో మొరపెట్టుకున్న ఇంటి స్థలం బాధితులు అంకం సురేష్**

**తొర్రూరు ప్రతినిధి, జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** వలిగొండ మండలం రోడ్డు మార్గం ద్వారా భద్రాచలం వరకు విస్తరిస్తున్న నేషనల్ హైవే లో భాగంగా తొర్రూర్ లో నిర్మిస్తున్న బైపాస్ రోడ్ లో బాధితులు అంకం సురేష్ ఇండ్ల స్థలం నుండి సర్వే నెంబర్ 221 రహదారి వెళుతుందని నష్టపరిహారం చెల్లించాలని సోమవారం మండల ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. సర్వే నెంబర్ 221 లో మరి కొంత మంది ఇంటి స్థలాలు ఉన్నాయని స్థల యజమానులకు ఎవరికి తెలపకుండా మట్టిని సదన్ చేశారని ఇలా చేయడం సరి కాదని వారంటున్నారు. 2011 సంవత్సరంలో సొంత అవసరాల కోసం ఇంటి స్థలాలను కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు వలిగొండ నుండి భద్రాచలం వరకు నిర్మిస్తున్న నేషనల్ హైవే తొర్రూర్ లో నిర్వహిస్తున్న బైపాస్ రోడ్డు( ఓఆర్ఆర్) స్థల యజమానులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రహదారి నిర్మాణం కొరకు మట్టి పోసి సదను చేశారని అన్నారు. ఈ సర్వే నెంబర్లు గల ఇళ్ల స్థలాలను పరిశీలించి బాధితులకు నష్టపరిహారం ఇప్పించి నాకు న్యాయం చేయాలని కోరుతున్నాం అని అంటున్నారు బాధితులు.

# ఉరవకొండ ఎంఈఓ ఈశ్వరప్పపై తీవ్ర అవినీతి ఆరోపణలు

**• వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐయఫ్‌డీయస్ డిమాండ్**



**ఉరవకొండ జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో చేతులు కలిపి విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న ఉరవకొండ మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్పను వెంటనే విధుల్లోంచి సస్పెండ్ చేయాలని ఏ ఐ డీ యఫ్ యస్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీఎం సిద్దు డిమాండ్ చేశారు. ఉరవకొండ పట్టణంలోని ఓ అగ్ర కుల ప్రైవేట్ పాఠశాల అక్రమాలను ప్రశ్నించిన విద్యార్థి సంఘాల పట్ల ఎంఈఓ ప్రదర్శించిన నిర్లక్ష్య వైఖరి, సదరు పాఠశాల యాజమాన్యంతో నడిపిన ఆర్థిక సంప్రదింపులపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లంచాల కక్కుర్తి.. 'వాటాల' బేరసారాలు! ఈ సందర్భంగా సీఎం సిద్దు మాట్లాడుతూ, ఉరవకొండలోని పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ విక్రయాలపై ఎంఈఓ ఈశ్వరప్పకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా.. ఆయన అత్యంత నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా సమాధానమిచ్చారన్నారు. ఈరోజు సెలవు.. మీకేమైనా సమస్య ఉంటే అనంతపురంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వెళ్ళి చెప్పుకోండి" అంటూ ఎంఈఓ ఫోన్ కట్ చేశారని సిద్దు ఆరోపించారు. అంతేకాకుండా, ఫిర్యాదు అందిన వెంటనే సదరు పాఠశాల యాజమాన్యానికి ఫోన్ చేసి, అక్రమాలను కప్పిపుచ్చడానికి నా వాటా నాకు పంపండి అంటూ నేరుగా లంచం డిమాండ్ చేస్తూ బేరసారాలకు దిగడం ఎంఈఓ అవినీతికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు పాతరపాఠశాలల ఆవరణలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, యూనిఫారాలు విక్రయిస్తే సదరు విద్యాసంస్థలను సీజ్ చేస్తామని జిల్లా విద్యాశాఖ అధికారులు మీడియా సాక్షిగా హెచ్చరించినప్పటికీ, ఉరవకొండ ఎంఈఓ మాత్రం ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని విద్యార్థి నేతలు మండిపడ్డారు. పాఠశాలలో యథేచ్ఛగా అక్రమ వ్యాపారం సాగుతున్నా ఎంఈఓ కన్నెత్తి చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు అందాయనే సంకేతాలు స్పష్టమవుతున్నాయని ఆరోపించారు. ఈశ్వరప్పకు సదరు పాఠశాల యాజమాన్యంపై ఉన్న 'ప్రత్యేక ప్రేమ' వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

**సస్పెండ్ చేయకుంటే ఆమరణ నిరాహార దీక్ష!** ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి కొమ్ముకాస్తూ, ప్రభుత్వ జీతాలు తింటూ ప్రైవేట్ యాజమాన్యాలకు తొత్తులుగా మారిన ఎంఈఓ ఈశ్వరప్పపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ఆయన్ను విధులనుంచి తొలగించాలని ఏ ఐ యఫ్ డీ యస్ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో, ఎంఈఓ సస్పెన్షన్ వేటు పడేంత వరకు ఉరవకొండ కేంద్రంగా ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నందు, జిల్లా విద్యార్థి నాయకుడు బ్రహ్మ, సంఘం ముఖ్య నాయకులు మధు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు తెరుచుకున్నాయి... విద్యాశాఖ మంత్రి ఎక్కడ"..?

**- స్వేరోస్ భూపాలపల్లి నియోజకవర్గ జిల్లా నాయకులు గుర్రం సుశ్రుత్.**



**భూపాలపల్లి జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యారంగ సమస్యలపై స్వేరోస్ భూపాలపల్లి జిల్లా నాయకుడులి గుర్రం సుశ్రుత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు విద్యార్థులు కొత్త ఆశలతో పాఠశాలలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండగా, మరోవైపు ఉపాధ్యాయులు బోధనకు సమాయత్తమయ్యారని తెలిపారు. అయితే విద్యార్థులభవిష్యత్తుకు సంబంధించినఅత్యంత కీలకమైన విద్యాశాఖకుఇప్పటికీ పూర్తి స్థాయి మంత్రి లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారుప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించకపోవడం విద్యారంగంపై ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోందని జంపన్న అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు, మౌలిక వసతుల కొరత, భవనాల మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో విద్యారంగ అభివృద్ధిపై అనేక హామీలు ఇచ్చి, విద్యార్థుల తల్లిదండ్రుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు పాఠశాలల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉ ందన్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న ఈ సమయంలోనైనా ప్రభుత్వం వెంటనే విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమించి, రాష్ట్రంలోని పాఠశాలల్లో, నెలకొన్న ప్రధాన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని స్వేరోస్ భూపాలపల్లి జిల్లా నాయకుడు గుర్రం సుశ్రుత్ డిమాండ్ చేశారు.

# ఘనంగా మంత్రి నారాయణ 69వ జన్మదిన వేడుకలు

**నెల్లూరు, జూన్ 15 (పీసీడబ్ల్యూ న్యూస్):-** రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ 69వ జన్మదిన వేడుకలు నెల్లూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు నగరవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, అన్నదానాలు చేపట్టి సంబరాలు జరిపారు. చింతారెడ్డిపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంత్రి అల్లుడు గంటా రవితేజ, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా టీడీపీ కార్యాలయంలో మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి, రవితేజతో కలిసి 69 కేజీల భారీ కేక్‌ను కట్ చేశారు. మంత్రి చిత్రపటానికి డ్రోన్ ద్వారా పాలాభిషేకం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నగరంలోని పలు డివిజన్లలో అన్నదానాలు, వైద్య శిబిరాలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రజాసేవకు మంత్రి నారాయణ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని, నగర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, మేయర్ సుజాత అశోక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అమ్మ ఫోన్ వస్తే ఎత్తాల్సిందే..

### - తెలుగు ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి



అఫ్ఘానిస్థాన్‌తో తొలి వన్డే ముగిసిన అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. తెలుగు ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి రిపోర్టర్ల ప్రశ్నలకు సమాధానమిస్తుండగా.. అతడి తల్లి నుంచి ఫోన్ వచ్చింది. దాంతో ప్రెస్ మీట్‌ను కాసేపు ఆపిన నితీశ్.. 'అమ్మా.. 5 నిమిషాల్లో మళ్లీ చేస్తాను' అని తెలుగులో మాట్లాడి ఫోన్ కట్ చేశాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ధర్మశాల వేదికగా అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో భారత్ ఘన విజయం సాధించి.. సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే మ్యాచ్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీమిండియా యంగ్ ఆల్ రౌండర్, తెలుగు క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి పాల్గొన్నాడు. నితీశ్ విలేకరులతో మాట్లాడుతుండగా.. అతడి తల్లి ఫోన్ చేసింది. దీంతో ప్రెస్ మీట్ ఆపేసిన అతడు.. తల్లితో ఫోన్ మాట్లాడాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మీడియా సమావేశంలో రిపోర్టర్ల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్న సమయంలో నితీశ్ కుమార్ రెడ్డి ఫోన్ మోగింది. అమ్మ నుంచి కాల్ వచ్చిందని గుర్తించిన అతడు.. ప్రెస్ మీట్‌ను కాసేపు ఆపి ఫోన్ లిఫ్ట్ చేశాడు. ఈ విషయాన్ని విలేకరులకు చెప్పాడు. 'అమ్మా.. 5 నిమిషాల్లో మళ్లీ చేస్తాను' అని తెలుగులో మాట్లాడి ఫోన్ కట్ చేశాడు. అనంతరం మీడియా ప్రతినిధులకు చిరునవ్వుతో సారీ చెప్పాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు.. నితీశ్ కుమార్ రెడ్డిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. . 'మన తెలుగును ప్రపంచ వేదికపై హైలైట్ చేస్తున్నాడు', 'నితీశ్‌కు అమ్మ అంటే ఎంత ప్రేమో..' , 'అమ్మ నుంచి కాల్ వస్తే ఎత్తక తప్పదు మరీ' అని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాల వేదికగా జరిగిన తొలి వన్డేను వర్షం కారణంగా.. 25 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘానిస్థాన్ జట్టు 194 పరుగులకు ఆలౌటైంది. అరంగేట్రంలోనే గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబె తలో 3 వికెట్లతో సత్తాచాటారు. నితీశ్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం టీమిండియా 22.5 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్(84బి), కేఎల్ రాహుల్(39బి) రాణించారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

# ఒకే రోజున భారత జట్లు మూడు కీలక మ్యాచ్‌లు!



క్రికెట్ అభిమానులకు జూన్ 17 ప్రత్యేకమైన రోజుగా మారనుంది. ఒకే రోజున భారత సీనియర్ జట్టు, ఇండియా-ఎ జట్టు, భారత మహిళల జట్టు కీలక మ్యాచ్‌లు ఆడనున్నాయి. తిలక్ వర్మ నేతృత్వంలోని ఇండియా-ఎ జట్టు, శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని సీనియర్ జట్టు, మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు వరుసగా బరిలోకి దిగనున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు క్రికెట్ అభిమానులకు పండుగ వాతావరణం నెలకొననుంది.భారత క్రికెట్ అభిమానులకు జూన్ 17 ప్రత్యేకమైన రోజుగా నిలవబోతోంది. సాధారణంగా ఒకే రోజున ఒక భారత జట్టు మ్యాచ్ ఆడటం చూస్తుంటాం. కానీ ఈసారి సీనియర్ పురుషుల జట్టు, ఇండియా-ఎ జట్టు, మహిళల జట్టు వరుసగా బరిలోకి దిగనున్నాయి. దీంతో ఉదయం నుంచి రాత్రి వరకు దాదాపు 12 గంటలకు పైగా భారత క్రికెట్ అభిమానులు టీవీలు, మొబైల్ స్క్రీన్‌లకు అతుక్కుపోయే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రత్యేక రోజున మూడు వేర్వేరు స్థాయిల్లో భారత జట్లు కీలక పోరాటాలకు సిద్ధమవుతున్నాయి. యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించే ఇండియా-ఎ జట్టు మ్యాచ్‌తో రోజు ప్రారంభమవుతుంది. అనంతరం సీనియర్ జట్టు వన్డే సిరీస్‌లో కీలక మ్యాచ్ ఆడనుండగా, రాత్రికి మహిళల జట్టు టీ20 ప్రపంచకప్ పోరులో పాల్గొంటుంది. ఉదయం 10 గంటలకు ఇండియా-ఎ జట్టు అఫ్ఘానిస్థాన్-ఎతో తలపడనుంది. ప్రస్తుతం జరుగుతున్న త్రైపాక్షిక టోర్నీలో ఈ మ్యాచ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్న తిలక్ వర్మకు ఇది మరో పరీక్షగా మారనుంది. ఫైనల్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలంటే ఈ మ్యాచ్‌లో మంచి ప్రదర్శన అవసరం కావొచ్చని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. యువ ప్రతిభను అంచనా వేయాలనుకునే అభిమానుల దృష్టి ఈ మ్యాచ్‌పై ఉండనుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 1.30 గంటలకు భారత సీనియర్ జట్టు అఫ్ఘానిస్థాన్‌తో వన్డే మ్యాచ్ ఆడనుంది. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని జట్టు ఇప్పటికే సిరీస్‌లో ఆధిక్యం సాధించిన నేపథ్యంలో ఈ మ్యాచ్ విజయం ద్వారా సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇటీవల యువ ఆటగాళ్లు, కొత్త కాంబినేషన్లతో ప్రయోగాలు చేస్తున్న భారత జట్టు మరోసారి తన బలాన్ని చాటుకునేందుకు సిద్ధమవుతోంది. ఇక రాత్రి 7 గంటలకు మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు బరిలోకి దిగనుంది. నెదర్లాండ్స్‌తో జరిగే ఈ మ్యాచ్‌లో విజయం సాధించి టోర్నీలో తమ జోరును కొనసాగించాలని భారత మహిళలు భావిస్తున్నారు. గత మ్యాచ్‌లో సాధించిన విజయంతో ఉత్సాహంగా ఉన్న జట్టు, తదుపరి కీలక పోరాటాలకు ముందు ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని చూస్తోంది.

# పాక్ బౌలర్ గొంతు పట్టుకున్న టీమిండియా ప్లేయర్.!!



హై-వోల్టేజ్ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం 171 పరుగుల క్లిష్టమైన లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ జట్టు భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. వరుస వికెట్లు కోల్పోతూ కేవలం 106 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత మహిళల జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయాన్ని నమోదు చేసి టోర్నమెంట్‌లో శుభారంభం చేసింది. అయితే ప్రస్తుతం ఈ మ్యాచ్‌కు సంబంధించిన వీడియో అంటూ ఒకటి వైరల్ అవుతుంది. మ్యాచ్ మధ్యలో పాకిస్తాన్ బౌలర్.. భారత బ్యాటర్ మీదకు దూసుకెళ్లడం.. అదే సమయంలో భారత ప్లేయర్ పాక్ ప్లేయర్ గొంతు పట్టుకోవడం చకచకా జరిగిపోతాయి. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియా అయిన ఎక్స్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతుంది. అయితే ఇది నిజమైన వీడియో కాదు. ఏఐతో సృష్టించిన వీడియో. భారత్, పాకిస్తాన్ మహిళల జట్ల మధ్య జరిగిన పోరులో ఇటువంటి సంఘటన అస్సలు చోటుచేసుకోలేదు. ఈ వీడియోను క్షణ్ణంగా పరిశీలిస్తే మీకు కూడా అర్థం అవుతుంది. మొదట మైదానంలో ఇద్దరు భారత బ్యాటర్లే కనిపిస్తారు. అనంతరం ముగ్గురు బ్యాటర్లు కనిపిస్తారు. ప్రస్తుతం బై రన్నర్ నిబంధన లేదు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో బ్యాటింగ్‌కు చెందిన జట్టు నుంచి కేవలం ఇద్దరు బ్యాటర్లు మాత్రమే మైదానంలో ఉంటారు.

# వైభవ్ సూర్యవంశీ వెనుక ఆరేళ్ల కఠిన శ్రమ

ఐపీఎల్ లాస్ట్ రెండు సీజన్లలో తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచిన యంగ్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ సక్సెస్ వెనుక ఆరేళ్ల కఠిన శ్రమ దాగి ఉంది. కేవలం 15 ఏళ్ల వయసులోనే వరల్డ్ క్రికెట్ మోస్ట్ ఎక్సైటింగ్ బ్యాటింగ్ సెన్సేషన్‌గా మారిన వైభవ్, రీసెంట్ ఐపీఎల్ సీజన్లలో 237 ప్లస్ స్ట్రైక్ రేట్‌తో 776 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ సూపర్ పర్ఫార్మెన్స్‌తో యూకే టూర్‌కు వెళ్లే ఇండియా టి20ఐ టీమ్‌కు సెలెక్ట్ అయ్యాడు. పాట్నాలోని తన అకాడమీలో ఎనిమిదేళ్ల వయసు నుంచి వైభవ్‌కు ట్రైనింగ్ ఇచ్చిన చైల్డ్‌హుడ్ కోచ్ మనీష్ ఓఝా అతని జర్నీ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేశాడు. టెన్నిస్ బాల్ నుంచి హార్డ్‌బాల్ క్రికెట్‌కు మారినప్పటి నుంచి వైభవ్ రోజుకు కనీసం 600 బంతులు అంటే దాదాపు 100 ఓవర్లు ఫేస్ చేసేవాడని కోచ్ ఓఝా చెప్పాడు. ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నాన్‌స్టాప్‌గా ప్రాక్టీస్ సాగేది. ఫస్ట్ తానే స్వయంగా 200 నుంచి 300 బంతులు త్రోడౌన్స్ వేసేవాడినని, తాను అలసిపోతే సపోర్ట్ స్టాఫ్, వారు కూడా అలసిపోతే అకాడమీ బౌలర్లు వైభవ్‌కు బౌలింగ్ చేసేవారని తెలిపాడు. అందరూ అలసిపోయినా నెట్




సెషన్స్, బౌలింగ్ మెషిన్ల ద్వారా వైభవ్ తన బ్యాటింగ్ ప్రాక్టీస్ కంటిన్యూ చేసేవాడు. ఈ ఆరేళ్ల రిపీటెడ్ ట్రైనింగ్ వల్లే అతనిలో అద్భుతమైన మజిల్ మెమరీ, పవర్‌ఫుల్ బ్యాట్ స్వింగ్ క్రియేట్ అయ్యాయని విశ్లేషించాడు. సమస్తీపూర్ నుంచి రెండున్నర గంటల పాటు ట్రావెల్ చేసి వైభవ్ తన తండ్రి సంజీవ్‌తో కలిసి ఉదయం 5 గంటలకే పాట్నా అకాడమీకి వచ్చేవాడు. వైభవ్ కెరీర్ కోసం అతని పేరెంట్స్ ఎన్నో త్యాగాలు చేశారని కోచ్ గుర్తుచేసుకున్నాడు. వైభవ్ తల్లి ఆర్తి రోజు అర్ధరాత్రి 2 గంటలకే లేచి లంచ్ ప్రిపేర్ చేసేది. కేవలం వైభవ్, అతని తండ్రి కోసమే కాకుండా వారితో పాటు వచ్చే బౌలర్లు, అకాడమీలో పేద పిల్లల కోసం రోజు 10 నుంచి 15 మందికి సరిపోయే ఫుడ్ ప్యాక్ చేసి పంపేదని ఎమోషనల్ అయ్యాడు. పేరెంట్స్ ఫుల్ సపోర్ట్ వల్లే వైభవ్ ఈరోజు ఛాంపియన్ ప్లేయర్ అయ్యాడని స్పష్టం చేశాడు. వైభవ్ సూర్యవంశీ సక్సెస్ గ్రాఫ్ చూసిన తర్వాత ఇప్పుడు ఇండియా అంతటా పేరెంట్స్ తమ పిల్లలను క్రికెటర్లు చేయాలని డిసైడ్ అవుతున్నారు. ప్రస్తుతం ఐదేళ్ల చిన్న పిల్లలను కూడా అకాడమీకి తీసుకొస్తూ తమ బిడ్డను 'నెక్ట్స్ వైభవ్' లా మార్చాలని కోరుతున్నట్లు ఓఝా చెప్పాడు. వైభవ్ ఇప్పుడు ఇండియాలోని యంగ్ జనరేషన్‌కు ఒక రోల్ మోడల్, ఒక బిగ్ ఇన్‌స్పిరేషన్‌గా మారాడని సంతోషం వ్యక్తం చేశాడు. సరైన టెక్నికల్ పారామీటర్స్, కఠినమైన క్రమశిక్షణతో ఆడితే పాజిటివ్ రిజల్ట్స్ వస్తాయని వైభవ్ ప్రూవ్ చేశాడని కొనియాడాడు.

# మైదానంలో చూసే కోహ్లీ.. బయట ఉండే కోహ్లీ

### - మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ఇంట్రెస్టింగ్ కామెంట్స్

ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మీద ఉన్న ఒక బిగ్గెస్ట్ మిత్ (అపోహ) గురించి మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. కోహ్లీతో కలిసి చాలా ఏళ్లు ట్రావెల్ చేసిన శాస్త్రి, విరాట్ క్యారెక్టర్ గురించి ఓపెన్ అయ్యాడు. కోహ్లీ అహంకారి, గర్వంతో ఊగిపోతాడు, ఒక మొండి పిల్లాడిలా బిహేవ్ చేస్తాడు అని అందరూ అనుకుంటారు. శాస్త్రి మాటల ప్రకారం ఇదంతా నిజమే కావచ్చు కానీ, అది కేవలం క్రికెట్ గ్రౌండ్ వరకు మాత్రమే పరిమితం. ఫీల్డ్ బయట కోహ్లీ కంప్లీట్ డిఫరెంట్ పర్సన్ అని శాస్త్రి చెప్పాడు. మ్యాచ్ స్టార్ట్ అవ్వగానే అగ్రెసివ్ మోడ్‌లోకి వెళ్లి, బయటకు రాగానే నార్మల్‌గా మారిపోయే ఆ స్విచ్ ఆన్, స్విచ్ ఆఫ్ క్వాలిటీ కోహ్లీలో తనకు చాలా ఇష్టమని వివరించాడు. న్యూజిలాండ్ బ్యాటింగ్ లెజెండ్ కేన్ విలియమ్సన్ ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడంతో విరాట్ కోహ్లీ ఎమోషనల్ అయ్యాడు. వీరిద్దరి స్నేహం 2008 అండర్-19 వరల్డ్ కప్ నుంచి కొనసాగుతోంది. 16 ఏళ్ల కెరీర్‌లో కివీస్ టీమ్ తరఫున 378 మ్యాచ్‌లు ఆడి ఎన్నో రికార్డులు క్రియేట్ చేసిన విలియమ్సన్‌ను క్రికెట్ వరల్డ్ మొత్తం గౌరవిస్తుంది. 2025లో టి20 ఇంటర్నేషనల్స్ నుంచి కూడా తప్పుకోవాలని కేన్ తీసుకున్న డెసిషన్ తర్వాత కోహ్లీ సోషల్ మీడియాలో స్పెషల్ మెసేజ్ పోస్ట్ చేశాడు. మైదానంలో ప్రత్యర్థిగా ఉన్నా, బయట మాత్రం తమ మధ్య ఉన్న ఫ్రెండ్‌షిప్ చాలా విలువైందని కోహ్లీ రాసుకొచ్చాడు. ఐపీఎల్‌లో కూడా కోహ్లీ, విలియమ్సన్ చాలా సార్లు పోటీ పడ్డారు. విలియమ్సన్ సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ టీమ్స్ కు ప్రాతినిధ్యం వహించగా, కోహ్లీ ఆర్సీబీ మెయిన్ ప్లేయర్‌గా ఉన్నాడు. “నీ బ్యాటింగ్ చూడటం, నీతో పోటీ పడటం నాకు ఎప్పుడూ ఒక



ప్లెజర్. అంతకంటే ఎక్కువగా నీ స్నేహాన్ని, క్రికెట్ పై నీకు ఉన్న విజన్‌ను నేను గౌరవిస్తాను” అని కోహ్లీ చెప్పాడు. ఇప్పటి వరకు కేన్ క్రికెట్ కోసం తన వంతు కృషి చేశాడని, ఇకపై విశ్రాంతి తీసుకుంటూ లైఫ్ ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. జీవితం ఇప్పుడే మొదలైందని, అతనికి ఎప్పుడూ ఆల్ ది బెస్ట్ అని తన మిత్రుడికి ఫేర్వెల్ ఇచ్చాడు. రవిశాస్త్రి, కోహ్లీ కాంబినేషన్‌లో ఇండియా టీమ్ ఇంటర్నేషనల్ లెవెల్లో ఎన్నో విజయాలు సాధించింది. కోహ్లీ గ్రౌండ్ లో చూపే ఆ అగ్రెషన్ వెనుక టీమ్ గెలవాలనే తపన ఉంటుందని శాస్త్రి క్లారిటీ ఇచ్చాడు. ముఖ్యంగా స్లో పిచ్ ల మీద కూడా కోహ్లీ తన టెక్నిక్‌తో రన్స్ చేయగలడని కొనియాడాడు. క్రికెట్ క్లోజ్ టు హార్ట్ అని భావించే కోహ్లీ, ఆటను ఎప్పుడూ వదిలిపెట్టాలని అనుకోడని తెలిపాడు. ఇప్పుడు విలియమ్సన్ లాంటి మిత్రుడు తప్పుకోవడంతో కోహ్లీ కాస్త ఫీల్ అయినప్పటికీ, అతని గ్లోరియస్ కెరీర్ పట్ల సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశాడు.

# ఏబీ డివిలియర్స్ రికార్డ్‌ను బద్దలకొట్టిన చాహల్



టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ బంతితోనే కాకుండా బ్యాట్‌తో కూడా అద్భుతాలు చేయగలనని నిరూపించాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ విసిరిన వినూత్న బ్యాటింగ్ ఛాలెంజ్‌ను స్వీకరించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. సాధారణంగా తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థులను కట్టడి చేసే చహల్.. ఈసారి బ్యాట్‌తో బంతిని బౌండరీ బయటకు పంపించాడు. కేవలం 50 బంతుల్లోనే 100 పరుగులు చేయాలని, బౌలింగ్ గంటకు 81 కిలోమీటర్ల వేగంతో మొదలై.. ప్రతీ బంతికి ఒక మైలు చొప్పున పెరుగుతుందని పీటర్సన్ సవాల్ విసిరాడు. అంతేకాకుంబా బౌండరీ దూరాన్ని 40 మీటర్లకు తగ్గించాడు. ఈ వినూత్న నిబంధనలతో సాగిన ఈ పోరు ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తించింది.తొలి బంతికే సిక్సర్ బాదిన చాహల్.. రెండో బంతిని కూడా సిక్సర్ తరలించాడు. అయితే మూడో బంతికి క్యాచ్ ఇవ్వగా ఫీల్డర్ వదిలేసాడు. ఈ అవకాశంతో చాహల్ చెలరేగాడు. అతని షాట్లకు పీటర్సన్ అవాక్కయ్యాడు. 8వ బంతికి చాహల్ ఔటైనప్పటికీ.. రూల్స్ ప్రకారం ఔటైనప్పుడు తిరిగి బ్యాటింగ్ చేసేందుకు అతని స్కోర్ నుంచి ఐదు పరుగులు తగ్గించారు. దాంతో చాహల్ స్కోర్ 26 పరుగులకు పడిపోయింది. 10 బంతులు ముగిసే సరికి చాహల్ 33 పరుగులు చేశాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడిన చాహల్ 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ హాఫ్ సెంచరీని చాహల్ తనదైన శైలిలో సెలెబ్రేట్ చేసుకున్నాడు. పీటర్సన్ సైతం అతన్ని కౌగిలించుకొని అభినందించాడు. ఆ తర్వాత 16వ బంతికి మరో సిక్సర్ కొట్టే ప్రయత్నంలో చహల్ అవుటయ్యారు. దీనితో మరొక ఐదు పరుగులు కోల్పోవాల్సి వచ్చింది. 20వ బంతి ముగిసే సమయానికి చహల్ స్కోరు 56 పరుగుల వద్ద ఉంది. ఆ తర్వాత వరుస సిక్సర్లతో విరుచుకుపడి కేవలం 25 బంతుల్లోనే 90 పరుగుల మార్కును అందుకున్నాడు. చివరకు 29వ బంతిని ఆకాశమే హద్దుగా సిక్సర్ బాదిన చహల్ శతకం పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో సౌతాఫ్రికా విధ్వంసకర బ్యాటర్ ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న పాత రికార్డును చహల్ అధిగమించాడు. ఈ సవాలును పూర్తి చేయడానికి చహల్ ఏకంగా 17 సిక్సర్లు కొట్టాడు. ఇంకా 21 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టించాడు.

# వెంకటేశ్, కళ్యాణ్ రామ్ కాంబో

## మరో సినిమా ప్లాన్ చేస్తున్న అనిల్ రావిపూడి




టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి మరో భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌లో ఆయన సినిమాలకు ప్రత్యేక క్రేజ్ ఏర్పడింది. 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి వరుస విజయాల తర్వాత అనిల్ రావిపూడి ఇప్పుడు విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లతో కలిసి ఓ క్రేజీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే వెంకటేష్‌తో 'ఎఫ్2', 'ఎఫ్3' వంటి విజయవంతమైన చిత్రాలు అందించిన అనిల్, కళ్యాణ్ రామ్‌తో తన తొలి చిత్రం 'పటాస్' ద్వారా సూపర్ హిట్ అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరు హీరోలను ఒకే సినిమాలో చూపించబోతుండటంతో ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని సమాచారం. పూర్తి స్థాయి యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా టైటిల్‌కు సంబంధించి ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పండుగ వాతావరణం, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్, అనిల్ రావిపూడి స్టైల్ కామెడీకి సరిపోయేలా ఈ చిత్రానికి 'సంక్రాంతి సరుకు' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ టైటిల్ మాస్, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉంటే, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'సింగ్ గీతం' గోల్డెన్ బ్లాక్‌బస్టర్ ఈవెంట్‌లో అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్‌గా మారాయి. ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ చిత్ర విజయోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, నిర్మాత నాగ్ అశ్విన్‌పై ప్రశంసలు కురిపించారు. సాధారణంగా మేము ట్రైలర్లు, ప్రమోషన్లతో సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి చాలా కష్టపడతాం. కానీ నాగ్ అశ్విన్ మాత్రం ట్రైలర్ లేకుండానే సినిమాను విడుదల చేసి విజయం సాధించారు. ఆ ఫార్ములా నాకు బాగా నచ్చింది. ఇకపై నా సినిమాలకు కూడా ట్రైలర్లు కట్ చేయను అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.

# కరుప్ప విజయంతో మరింత బిజీగా త్రిష


## రెమ్యునరేషన్ కూడా పెంచినట్లు టాక్



సౌత్ సినీ ఇండస్ట్రీలో రెండు దశాబ్దాలకు పైగా తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్న హీరోయిన్ త్రిష మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం ఆమె రెమ్యూనరేషన్‌కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వరుస విజయాలతో కెరీర్‌లో మళ్లీ బిజీ అయిన త్రిష, కొత్త సినిమాల కోసం తన పారితోషికాన్ని పెంచినట్లు సినీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. త్రిష కెరీర్‌ను పరిశీలిస్తే ఎన్నో విజయాలతో పాటు కొన్ని పరాజయాలు కూడా ఎదురయ్యాయి. అయితే ప్రతిసారి చిన్న విరామం తర్వాత ఆమె మరింత బలంగా తిరిగి వచ్చి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇదే కారణంగా ఆమెను సౌత్ ఇండస్ట్రీలో అత్యంత నిలకడైన హీరోయిన్లలో ఒకరిగా భావిస్తారు. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించకపోయినా, తాజాగా కరుప్పు వంటి భారీ హిట్‌తో త్రిష మార్కెట్ మళ్లీ ఊపందుకుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమె కెరీర్‌లో మరో గోల్డెన్ ఫేజ్ నడుస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పెరగడం, ప్రేక్షకుల్లో ఇప్పటికీ మంచి ఆదరణ ఉండటం ఆమె క్రేజ్‌కు ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. యువ హీరోయిన్ల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, తన అనుభవం, నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో త్రిష ప్రత్యేక స్థానాన్ని కొనసాగిస్తున్నారు. అందుకే నిర్మాతలు ఇప్పటికీ ఆమెను తమ ప్రాజెక్టుల్లో భాగం చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఇటీవల విడుదలైన కరుప్పు చిత్రం విజయంతో త్రిషకు కొత్త అవకాశాలు మరింత పెరిగినట్లు టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి రూపొందే ద్విభాషా చిత్రాల కోసం ఆమెను సంప్రదిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే త్రిష తన రెమ్యూనరేషన్‌ను కూడా పెంచినట్లు వార్తలు వెలువడుతున్నాయి. మరోవైపు త్రిష చేతిలో ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగు, తమిళంతో పాటు ఇతర దక్షిణాది భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయి.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విజయ్-రష్మిక..

## విద్యార్థులకు అండగా కొత్త దంపతులు



స్టార్ దంపతులు విజయ్ దేవరకొండ, రష్మిక మందణ్ణ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. తాము ప్రకటించినట్టుగానే సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విజయ్ తండ్రి జన్మించిన తెలంగాణలోని అచ్చంపేట మండలంలోని 9, 10వ తరగతి విద్యార్థులకు అండగా నిలుస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని విజయ్ దేవరకొండ స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

ఈ మేరకు విజయ్ తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. "మా నాన్న పుట్టిన చిన్న పల్లె తుమ్మనపేటకు బయలుదేరాం. ఈ ఏడాది ఫిబ్రవరిలో నేను, రష్మిక మా ఒక చిన్న కలను ప్రకటించాం. అచ్చంపేట మండలంలోని 9, 10 తరగతుల విద్యార్థులను ప్రోత్సహించాలన్నదే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. విజయ్ పోస్ట్‌ను రష్మిక రీషేర్ చేస్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉదయ్‌పూర్‌లో వివాహ బంధంతో ఒక్కటైన ఈ జంట, 'దేవరకొండ ఫౌండేషన్' ద్వారా తుమ్మనపేటలోని 44 ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఫీజులు చెల్లించడం, వారికి అవసరమైన నోట్‌బుక్స్, ఇతర స్టడీ మెటీరియల్‌ను అందించనున్నారు. తద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు ఆర్థిక కారణాలతో చదువు మధ్యలో ఆగిపోకుండా చూడాలన్నది వీరి సంకల్పం.

ఇక సినిమాల విషయానికొస్తే, వివాహం తర్వాత విజయ్, రష్మిక తొలిసారిగా 'రణబాలి' అనే పీరియడ్ డ్రామా చిత్రంలో కలిసి నటిస్తున్నారు. గతంలో 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించిన ఈ జంటకు, 'రణబాలి' మూడో చిత్రం కానుంది. 1850ల నాటి చారిత్రక వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. చరిత్ర పుస్తకాల్లో నమోదుకాని, బ్రిటిష్ వారు తప్పుగా ప్రచారం చేసిన కొన్ని కీలక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం కథ సాగుతుందని సమాచారం.

# కర్నూలులో నాగబంధం యూనిట్ సందడి




కర్నూలు నగరంలో నాగబంధం చిత్ర బృందం సందడి చేసింది. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద అనంత పద్మనాభ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి ఈ సినిమా ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హీరో విరాట్ కర్ణ, హీరోయిన్ నభా నటేష్, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు పాల్గొన్నారు. సినిమా ప్రమోషన్‌ను కర్నూలు నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందని సినీనటులు తెలిపారు. యువతకు పురాణ కథలు, దేవాలయాల గురించి సినిమాలో చూపించామన్నారు. జులై 3వ తేదీన ఈ చిత్రం విడుదలవుతుందని, అందరూ ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా కొండారెడ్డి బురుజు వద్ద హీరోయిన్ డ్యాన్స్‌తో సందడి చేశారు.


# సల్మాన్‌తో రాజ్ నిడుమోరు చిత్రం



'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' వంటి సూపర్ హిట్ సిరీస్‌లకు దర్శకత్వం వహించిన రాజ్ నిడిమోరు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ సినిమాకు సిద్ధమవుతున్నారు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో రాజ్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 'ఒక హాలీవుడ్ సినిమా స్క్రిప్ట్ ఇప్పుడే మొదలైంది, అది ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. మరో సిరీస్ కూడా అభివృద్ధి దశలో ఉంది. మా హిందీ సినిమా నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను దృష్టిలోపెట్టుకొని, భారీ బడ్జెట్‌తో ఈ సూపర్ సినిమా రూపొందిస్తున్నారు. అక్టోబర్‌లో ఈ షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తారని సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. గతంలోనూ ఈ సినిమా గురించి వార్తలు ప్రచారమయ్యాయి. ఈ చిత్రంలో రాజ్ భార్య సమంత హీరోయిన్‌గా నటించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే, వాటిని రాజ్ సన్నిహిత వర్గాలు కొట్టిపారేశాయి. ఇక, సల్మాన్ ప్రస్తుతం దర్శకుడు వంశీ పైడిపల్లి, నిర్మాత దిల్‌రాజు కాంబినేషన్‌లో వస్తున్న మూవీలో షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.

# ప్రాణం పోతున్నట్టు ఉంది..

## ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న మృణాల్!



సినీ సెలబ్రిటీలు నిత్యం షూటింగ్ లతో బిజీగా గడిపేస్తూ తల మునకలవుతున్న విషయం అందరికీ తెలిసిందే. అందుకే తమ సినిమాల షూటింగ్స్ నుండి కాస్త విరామం దొరికిందంటే చాలు తమకు ఇష్టమైన ప్రదేశానికి వెళ్ళిపోయి ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే ఒక హీరోయిన్ కొంతకాలం అక్కడే గడిపింది. తన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంది. ఇప్పుడు ఆ సిటీ నుంచి వదిలి వస్తుంటే నా ప్రాణం పోతున్నట్టు ఉంది అంటూ ఎమోషనల్ అయ్యింది. ఆమె ఎవరో కాదు సీతామహాలక్ష్మి అలియాస్ మృణాల్ ఠాకూర్ఇటీవల వరుణ్ ధావన్ , పూజా హెగ్డే లతో కలిసి నటించిన హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది మృణాల్ ఠాకూర్ . ఇన్ని రోజులు ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా బిజీగా మారిన ఈమె.. కొన్ని రోజుల క్రితం చికాగోకి వెళ్ళింది. అక్కడ కూడా సందడి చేసింది. ఎంతో ఎంజాయ్ చేసింది. విదేశీ వీధిలో చిట్టి పొట్టి బట్టలతో గ్లామర్ లుక్కులో కనిపించి ప్రేక్షకులను, నెటిజన్లను ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు అక్కడినుంచి ఇండియాకి వస్తున్న నేపథ్యంలో అక్కడ ఎంజాయ్ చేసిన మధుర జ్ఞాపకాలను ఫోటోల రూపంలో బంధించి ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ.బ్యాగులు మొత్తం సర్దేశాను.. ఇక ఈ సిటీని వదిలే సమయం వచ్చింది. నిజం చెప్పాలంటే ప్రాణం పోతున్నట్టు ఉంది అంటూ ఏడుస్తున్న ఎమోజిని షేర్ చేసింది. ప్రస్తుతం ఇన్స్టాగ్రామ్ వేదికగా వైరల్ అవుతున్న ఫోటోలు పంచుకున్న క్యాప్షన్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఆ సిటీ మీకు అంత నచ్చిందా అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి అయితే మృణాల్ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇక ఇందులో ఈమె గ్లామర్ లుక్ తో ప్రేక్షకులను కట్టిపడేసింది. గ్లామర్ లుక్కులో విదేశీ వీధుల్లో తిరుగుతూ తెగ సందడి చేసింది. తనకు నచ్చిన ఫుడ్ తీసుకుంది. ఏది ఏమైనా మనకు నచ్చిన ప్రదేశాన్ని వదిలి వెళ్లాల్సి వస్తే ఎంత బాధ ఉంటుందో ప్రస్తుతం మృణాల్ కూడా అంతే బాధ అనుభవిస్తుంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు